# DD9 వార్త

తెలుగు దినపత్రిక

గురువారం, జనవరి 8, 2026


## గిరిజన గడ్డపై.. జాతీయ క్రీడా ఘనత

- మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి సీతక్క



5లో



తెలంగాణ జాగృతి పార్టీకై

## అధ్యాయన కమిటీ ఏర్పాటు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సమస్యల పైన అధ్యయన కమిటీ సభ్యుడిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఎంపిక

13లో




# భరితెగిస్తున్న లాటరీ మాఫియా

## లక్కీ లాటరీ పేరిట పోలీసులకు బురిడీ

- కేసు పెట్టి కూపన్లు సీజ్ చేసిన ఆగని వ్యాపారం
- కేసులు పెట్టిన ప్రాంతంలో నిషేధం.. పరిసర ప్రాంతాల్లో ప్రారంభం
- సక్సెస్ ఫుల్ గా టికెట్ల అమ్మకాలు, అనుకున్న సమయానికి "లక్కీ డ్రా"లు
- ఒక్కో కూపన్ ధర రూ.5001, 2500 కూపన్ల ముద్రణ
- కేసులంటే..భయమే లేదు!.. ఖాకీలంటే.. లెక్కే లేదు?
- కాళేశ్వరుడి సాక్షిగా అవినీతి తంతు
- కమిషన్ ఎరతో భాగస్వాములుగా మారిన ఉద్యోగులు, ప్రముఖులు
- డీడీ9 కథనాలతో బయటపడ్డ దందా




### 2430 కూపన్లు అమ్మకానికి సిద్ధం.. అమ్మిన 70 కూపన్లు సీజ్

### కేసు నమోదయ్యాక వాట్సాప్ గ్రూపుల్లో వ్యాపారం షురూ

"శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు" అన్న సామెతను నిజం చేస్తూ, తక్కువ విలువ చేసే ఆస్తితో రెట్టింపు సంపాదించాలనే దురాశకు, ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని, చట్టాలనే చుట్టాలుగా మలుచుకుంటూ ఒక అక్రమ లక్కీ లాటరీ దందాకు తెరలేపాడు ఓ ప్రబుద్ధుడు. అనుమతులు లేని ఈ లక్కీ డ్రా నాటకానికి కాళేశ్వరుడే సాక్షిగా మారినట్టు పరిస్థితి తయారైంది. అనుకున్నదే తడవుగా తన అక్రమ వ్యవహారంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రశ్నించే గొంతుకలు, సమాజంలో ప్రముఖులుగా చెలామణి అయ్యే వ్యక్తులను సైతం కమిషన్ల ఎరతో భాగస్వాములుగా మార్చాడు. సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తూ, సుమారు ముప్పావు కోటి విలువ చేసే ఆస్తిపై కోటి పావు కొట్టేయాలన్న పన్నాగంతో మొత్తం 2500 కూపన్లు ముద్రించి, ఒక్కో కూపన్‌ను రూ.5001కి విక్రయిస్తున్నాడు. ఈ అక్రమ వ్యవహారాన్ని పసికట్టిన డీడీ9 వార్త వరుస కథనాలతో బహిర్గతం చేయడంతో ఖాకీలు మేల్కొన్నారు. కేసు నమోదు చేయడంతో పాటు, అమ్మకానికి సిద్ధంగా ఉన్న 2430 కూపన్లు, ఇప్పటికే అమ్మిన 70 కూపన్లను సీజ్ చేసినట్టు పోలీసులు ప్రకటించారు. దీంతో వ్యవహారం ముగిసిందని భావించినవారు ఇక్కడే అసలు కథ మొదలైందని గ్రహించలేదు.

- భూపాలపల్లి, (డీడీ9 వార్త)

2లో

## లారీల అతి వే(ఆ)గం



### ప్రధాన కేంద్రాల్లో సైతం లారీల బీభత్సం

- గోదావరి నదిలో ఇసుకంతా మాయం..
- లారీల వేగాన్ని నియంత్రించని అధికార యంత్రాంగం
- జనావాసాలున్న ప్రాంతాల్లో సైతం తగ్గని లారీల వేగం
- లారీల దుమ్ముతో ప్రాణాలు విలవిల
- ఇసుకపై అసురులకన్ను అధికారుల శీతకన్ను..
- రోజు వందల లారీలకు ఎంట్రీ గ్యారంటీ.. ప్రజలకు ప్రాణాలకు నో గ్యారంటీ
- అవినీతికి అడ్డగా మారిన చర్ల నది ఒడ్డు





8లో

## జజ్జనకర జనారే జాతరకు చలోరే..

### మేడారం వైపు ఎడ్లబండ్ల పయనం



### చెట్ల కిందనే బండ్లు.. అక్కడే వంటావార్పులు..మొదలైన జాతర సందడి

- కరీంనగర్ నుంచీ అడవిబాటలో
- పిల్లాపాపలతో, మూటముల్లతో జాతరకు తరలిన కుటుంబాలు
- "బండెనక బండి కట్టి"జానపద గీతాలతో భక్తుల ఉత్సాహం
- నిండుపున్నమి వెన్నెలలో మెరిసిన మేడారం అడవి ప్రాంతం
- సంప్రదాయానికి గౌరవంగా ఎడ్లబండ్లకు దారి ఇచ్చిన పోలీసులు
- నలభై ఏండ్ల నాటి జాతర రోజుల్ని గుర్తు చేసిన దృశ్యాలు
- కోళ్లు–యాటలతో మొక్కులు..
- పసుపు, కుంకుమ, బెల్లం పంచుతూ ఆశీర్వాదాలు
- కాలం మారినా చెరగని మేడారం భక్తి సంప్రదాయం





14లో





# భరితెగిస్తున్న లాటరీ మాఫియా


## లక్కీ లాటరీ పేరిట పోలీసులకు బురిడీ




- కేసు పెట్టి కూపన్లు సీజ్ చేసిన ఆగని అక్రమ వ్యాపారం
- కేసులు పెట్టిన ప్రాంతంలో నిషేధం
- పరిసర ప్రాంతాల్లో ప్రారంభం
- సక్సెస్ ఫుల్ గా టికెట్ల అమ్మకాలు, అనుకున్న సమయానికి "లక్కీ డ్రా"లు
- ఒక్కో కూపన్ ధర రూ. 5001 2500 కూపన్ల ముద్రణ
- కేసులంటే..భయమే లేదు!
- ఖాకీలంటే.. లెక్కే లేదు?
- కాళేశ్వరుడి సాక్షిగా జరుగుతున్న అవినీతి తంతు
- చారాణ ఇంటికి భారాణ వసూళ్లు
- ముప్పావు కోటి ఇంటికి కోటింపావు కొట్టెయ్యాలని ఆశ
- అందుకే ఈ అక్రమ లాటరీ మార్గం
- కమిషన్ ఎరతో భాగస్వాములుగా మారిన ఉద్యోగులు, ప్రముఖులు
- డీడీ9 కథనాలతో బయటపడ్డ దందా
- 2430 కూపన్లు అమ్మకానికి సిద్ధం.. అమ్మిన 70 కూపన్లు సీజ్
- కేసు నమోదయ్యాక వాట్సాప్ గ్రూపుల్లో వ్యాపారం షురూ





**భూపాలపల్లి, జనవరి 6 (డీడీ9 వార్త):** "శతకోటి దరిద్రాలకు... అనంతకోటి ఉపాయాలు" అన్న సామెతను నిజం చేస్తూ, తక్కువ విలువ చేసే ఆస్తితో రెట్టింపు సంపాదించాలనే దురాశకు, ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని, చట్టాలనే చుట్టాలుగా మలుచుకుంటూ ఒక అక్రమ లక్కీ లాటరీ దందాకు తెరలేపాడు ఓ ప్రబుద్ధుడు. అనుమతులు లేని ఈ లక్కీ డ్రా నాటకానికి కాళేశ్వరుడే సాక్షిగా మారినట్టు పరిస్థితి తయారైంది. అనుకున్నదే తడవుగా తన అక్రమ వ్యవహారంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రశ్నించే గొంతుకలు, సమాజంలో ప్రముఖులుగా చెలామణి అయ్యే వ్యక్తులను సైతం కమిషన్ల ఎరతో భాగస్వాములుగా మార్చాడు. సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తూ, సుమారు ముప్పావు కోటి విలువ చేసే ఆస్తిపై కోటి పావు కొట్టేయాలన్న పన్నాగంతో మొత్తం 2500 కూపన్లు ముద్రించి, ఒక్కో కూపన్ ను రూ.5001కి విక్రయిస్తున్నాడు. ఈ అక్రమ వ్యవహారాన్ని పసికట్టిన డీడీ9 వార్త వరుస కథనాలతో బహిర్గతం చేయడంతో ఖాకీలు మేల్కొన్నారు. కేసు నమోదు చేయడంతో పాటు, అమ్మకానికి సిద్ధంగా ఉన్న 2430 కూపన్లు, ఇప్పటికే అమ్మిన 70 కూపన్లను సీజ్ చేసినట్టు పోలీసులు ప్రకటించారు. దీంతో వ్యవహారం ముగిసిందని భావించినవారు... ఇక్కడే అసలు కథ మొదలైందని గ్రహించలేదు.




### చైన్ లింక్ విధానం..

కేసు నమోదయ్యాక సదరు ప్రబుద్ధుడు తన రూటు మార్చాడు. బహిరంగ అమ్మకాల నుంచి వాట్సాప్ గ్రూపుల దాకా తన దందాను షిఫ్ట్ చేశాడు. 'లక్కీ డ్రా' పేరుతో ప్రత్యేక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి, కూపన్లు కొనుగోలు చేసిన వారినే సభ్యులుగా చేర్చుతూ, గొలుసు కట్టు (చైన్ లింక్) విధానంలో అత్యంత తెలివిగా దందాను కొనసాగిస్తున్నట్టు విశ్వాసనీయ సమాచారం.










### ఖాకీలకే టోకరా..

కేసు నమోదైన ప్రాంతంలో కాకుండా, సమీప పట్టణ ప్రాంతాలను ఎంచుకుని లక్కీ కూపన్ల అమ్మకాలు యథావిధిగా సాగుతున్నాయి. పోలీసులు కూపన్లు సీజ్ చేసినట్టు ప్రకటించినప్పటికీ, ఖాకీలకే టోకరా ఇస్తూ పట్టువదలని విక్రమార్కుడిలా ఈ అక్రమ లాటరీ దందా కొనసాగుతుండటం ఔరా అనిపిస్తోంది. నిఘా వర్గాల పనితీరు మాత్రం విస్మయానికి గురిచేస్తోంది. నాలుగో సింహాన్నే బురిడీ కొట్టించిన ఈ అక్రమార్కుడు, అనుకున్న సమయానికి డ్రా తీయాలన్న లక్ష్యంతో పకడ్బందీ వ్యూహంతో పూర్తి ప్రణాళిక రూపొందించుకుంటున్నట్టు సమాచారం. కేసులంటే భయమా? ఖాకీలంటే లెక్కా? అన్న ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమవుతున్నాయి.

### పోలీస్ బాస్‌కు ఫిర్యాదు?

ఇదిలా ఉండగా, అనుమతులు లేని అక్రమ లక్కీ డ్రా వ్యవహారాన్ని నిశితంగా గమనిస్తున్న ఈ ప్రాంతానికి చెందిన ఓ న్యాయవాది, మొత్తం వ్యవహారాన్ని పూసగుచ్చినట్టు రాష్ట్ర పోలీస్ బాస్ కు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఈ ఫిర్యాదుతో అయినా సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకుంటాయా? లేక దందాదారుల ధైర్యమే గెలుస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# మేడారం జాతర సందర్భంగా ఇసుక లారీలు బందు పెట్టాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జనవరి 7బుధవారం రోజున ఏటూరు నాగారం రెవిన్యూ డివిజన్ సాధన సమితి వ్యవస్థాపకులు బీజేపీ నాయకులు డా. జాడి రామరాజు నేత మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నాయకురాలునేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మేడారం జాతర ను అడ్డుపెట్టుకొని అడ్వా టిజింగ్ లో దూసుకెళ్లాడానికి ప్రయత్నం చేస్తున్న మంత్రి మేడారం జాతర కు వచ్చే భక్తులకు ఇసిక లారీల వలనఇబ్బంది పడుతున్నారు కాబట్టి మంత్రి గా ఇసిక లారీల ను ఎందుకు బంద్ పెట్టించడం లేదో చెప్పాలని అన్నారు. అదేవిదంగా నాడు ప్రతి పక్ష నాయకురాలు గా నేటి మంత్రి కమిషన్ కోసం నాడు లారీ ఆగపడితే ఇసిక లారినే అని మాట్లాడిన మంత్రి నేడు మేడారం జాతరకు వచ్చి పొయ్యేభక్తులకు ఇసిక లారీల వలనస మ్మక్క జాతర కు వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ములుగు ఎమ్మెల్యే తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి ఎందుకు ఇసిక లారీలు బంద్ పెట్టించడం లేదో ప్రజలకు చెప్పాలని అన్నారు . అదేవిదంగా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలపై కాని ఏజెన్సీ ప్రాంత ప్రజలపై ప్రేమ అభిమానం ఉన్నట్టు నటించడం కాకుండా కొండాయి బ్రిడ్జి పూర్తి ఎందుకు చెయ్యలేదో చెప్పాలని అన్నారు . అదేవి



దంగా ఇప్పటికైనా ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి కన్నాయిగూడెం కాంగ్రెస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే మాట్లాడిన వారిపై కేసులు పెట్టించి బ్లాక్మె యిల్ చెయ్యడం కన్నా ములుగు బస్సు డిపో పనులు ఎందుకు జరుగుతున్నాయో ఏటూరునాగారం బస్సు డిపో పనులు ఎందుకు జరగడం లేదో మంత్రిని నిలదీయ్యండి అన్నారు. అదేవిదంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ను అడ్డుపెట్టుకొని అడ్వాటిజింగ్ దూసుకెళ్లాడానికి ప్రయత్నం చేస్తున్నది తప్పా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలపై అభిమానం ఉంటే కొండాయి బ్రిడ్జి పూర్తి చేసి మేడారం జాతర వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం కల్పించాలేదో ఒక్కసారి ఏజెన్సీ ప్రాంతప్రజలు ఆలోచించాలని ఆర్ డి ఎస్ అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు.

# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ సైబర్ నేరాలపై అవగాహన

**భూపాలపల్లి జనవరి 7 ( డిడి 9 వార్త )**

విద్యార్థుల్లో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ నినాదంతో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంతో పాటు రోడ్డు భద్రతపై బుధవారం నాడు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రం లో నిర్వహించిన ఈకార్యక్రమంలో జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలలకు చెందినసుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా హ్యాకింగ్ వంటి సైబర్ నేరాలపై వీడియోల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో, వాటి వల్ల కలిగే ఆర్థిక నష్టాలపై ప్రత్యక్ష



ఉదాహరణలతో వివరించారు.సైబర్ మోసానికి గురైన వారు ఎలాంటి ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సైబర్ నేరాల నివారణపై ప్రతిజ్ఞ చేయించి, సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, బాధ్యతాయుత డిజిటల్ పౌరులుగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, అధిక వేగం కారణంగా జరిగే ప్రాణాంతక ప్రమాదాలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థులు అవగాహనతో పాటు బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించి, తాము నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా తెలియజేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీనరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, డీటీవో సంధాన్ ,సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కీలక సమావేశం..

- **డీసీసీ అధ్యక్షులు శ్రీ తోట దేవి ప్రసన్న ..**

**సుజాతనగర్, జనవరి 7 (డి డి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం సుజాతానగర్ మండల కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కీలక సమావేశం జరిగింది. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజల్లోకి పార్టీని మరింత బలంగా తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు శ్రీ తోట దేవి ప్రసన్న హాజరై మాట్లాడతు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారమే



లక్ష్యంగా ముందుకు సాగుతుందని, సుజాతానగర్ మండలంలో పార్టీకి అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. యువత, మహిళలు, రైతులు, కార్మిక వర్గాన్ని పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తిక్ , సుజాతానగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ , మండల కాంగ్రెస్ నాయకులు చిమట నాగేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అభిద్ , సింగభూపాలెం గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకన్న పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. రానున్న ఎన్నికల్లో ఐక్యంగా పోరాడుతూ కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు..



# కొత్తగా సర్పంచులు సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గ్రామపంచాయతీలలో కొత్తగా కొలువుదీరిన సర్పంచులు మరియు పాలక మండళ్లు గ్రామపంచాయతీ సిబ్బందిని ఆందోళనలకు గురి చేయకుండా భయభ్రాంతులకు గురి చేయకుండా పని చేపించుకోవాలని సూచించారు అలాగే వారికి రావలసిన వేతనాలు కూడా పెండింగ్ లేకుండా సకాలంలో చెల్లించే విధంగా కృషి చేయవలసినదిగా తెలియజేయుచున్నాము అన్నారు. అలాగే కొన్ని జీపీలలో జరుగుతున్న సంఘటన దృష్టితోని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నారు. కనుక గ్రామపంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకొని పనులు చేపించుకోవలసినదిగా తెలియజేయుచున్నాము. అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నరసయ్య, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిమే సదయ్య, సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై స్పందన

- **బోర్ మరమ్మతు చేసిన సర్పంచి, వార్డ్ మెంబర్**
- **పందికుంట ప్రజలకు నీటి సౌకర్యం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా భూపాల్ నగర్ గ్రామం సర్పంచి నాయిడి రమణారెడ్డి, వార్డు మెంబర్ గడ్డం భద్రయ్యలు ముందుకు పోతున్నారు. పందికుంట బస్ స్టాప్ వద్ద ఏడాదికాలంగా పనిచేయని చేతిపంపుకు వారు మరమ్మతులు చేపట్టారు. నిత్యం గ్రామ ప్రజలు భూపాల్ నగర్ నుంచి హనుమకొండ పోయేందుకు సుమారు రెండు కిలోమీటర్లు నడిచి బస్ స్టాప్ వద్దకు వచ్చి బస్సు ఎక్కి వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. ఈ నేపథ్యంలో బస్టాండ్ వద్ద నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన చేతిపంపు చెడిపోవడంతో దానిని మరమ్మతు చేసే నాధుడే కరువయ్యాడు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచి రమణారెడ్డి, వార్డు సభ్యులు భద్రయ్యలు తమను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని హామీలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్న ప్రజాప్రతినిధులు స్పందించి మొదట బోరు మరమ్మతు చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించారు. బోరును మరమ్మతు చేయించిన వారిలో సర్పంచ్ నాయిడి రమణారెడ్డి, వార్డు సభ్యులు గడ్డం భద్రయ్య లు సిబ్బంది బుర్రి సుగుణ, జీ. ఓదెలు, కా రోబార్ సాధం నరేష్ లతో కలిసి బోరు మరమ్మతు పనుల్లో పాలుపంచుకున్నారు.



## పిఆర్ టియూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ తిరుపతి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 7:**

బయ్యారం మండలం పిఆర్ టియు అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో పిఆర్ టియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బయ్యారం ఎస్ఐ తిరుపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను తీర్చే ఏకైక సంఘం పిఆర్టియు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్,రవి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు సునీత,పల్లవి,సంఘ బాధ్యులు రామారావు,రమేష్,భాస్కర్ చారి, నరసింహారావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక వారసత్వ పరిరక్షణకు చేతులు కలిపిన 'సాంస్కృతిక శాఖ భద్రాచలం డిగ్రీ కళాశాల'

- **సాంస్కృతిక వారసత్వ శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం మధ్య ఎంవోయు**

**భద్రాచలం, జనవరి 7 డిడి9 వార్త**

తెలంగాణ సాంస్కృతిక వారసత్వ శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం (అటానమస్ )మధ్య బుధవారం అవగాహన ఒప్పందం కుదిరి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ శాఖ డైరెక్టర్ అర్జునరావు,డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి నాగరాజు సమక్షంలో అవగాహన ఒప్పందం పై సంతకాలు చేసిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు తెలంగాణ ప్రాంతంలోని చారిత్రక, సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని, వారసత్వ పరిరక్షణ, పరిశోధన, ఫీల్డ్ విజిట్లు, శిక్షణ కార్యక్రమాలు, అతిథి ఉపన్యాసాలు వంటి అకడమిక్ కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఈ ఎంవోయు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఒప్పందం విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసి వారసత్వ సంరక్షణలో భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుందని,ఈ ఒప్పందానికి అంగీకరించిన తెలంగాణ సాంస్కృతిక వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావును భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.








## సీఎం కప్ 2025–26 యువత భవిష్యత్తును మార్చే విప్లవాత్మక కార్యక్రమం – మినిస్టర్ వాకిడి శ్రీహరి

**మణుగూరు, జనవరి 7 (డి డి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహించి ప్రతి విద్యార్థిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యవంతమైన జీవనశైలిని పెంపొందించాలనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దూరదృష్టి గల ఆలోచనకు సీఎం కప్ 2025-26 ప్రతిరూపం అని స్పోర్ట్స్ మినిస్టర్ శ్రీ వాకిడి శ్రీహరి గారు స్పష్టం చేశారు. ఈరోజు మణుగూరు మండలంలోని జూనియర్ గవర్నమెంట్ కాలేజ్ ప్రాంగణంలో సీఎం కప్ 2025-26 కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ క్రీడ జ్యోతిని వెలిగించిన అనంతరం మినిస్టర్ గారు మాట్లాడుతూ, "గ్రామాల్లోని ప్రతి క్రీడాకారుడిని రాష్ట్రస్థాయి వేదిక వరకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం. సీఎం కప్ ద్వారా క్రీడలను జీవితంగా మార్చుకునే అవకాశాన్ని యువతకు అందిస్తున్నాం" అని ఘనంగా తెలిపారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, "మన నియోజకవర్గంలో ఒక్క ప్రతిభ కూడా వృథా కాకూడదు. ప్రతి గ్రామంలో యువత క్రీడల్లో ముందుకు రావాలి. సీఎం కప్ ద్వారా క్రమశిక్షణతో కూడిన బలమైన భవిష్యత్తు నిర్మాణం జరుగుతుంది" అని శక్తివంతంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పటేల్ గారు, భద్రాచలం శాసనసభ్యులు శ్రీ తెల్లం వెంకట్రావు గారు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. జూనియర్ గవర్నమెంట్ కాలేజ్ లో విద్యార్థులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ సీఎం కప్‌కు ప్రజల నుంచి లభించిన విశేష స్పందనకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో MRO నరేష్ గారు, MPDO శ్రీనివాసరావు గారు,MPO వెంకటేశ్వర్లు గారు ,మండల అధ్యక్షుడు నవీన్ గారు, టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య గారు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి గారు, సమితి సింగారం సర్పంచ్ మాధవరావు గారు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు గారు, మైనార్టీ అధ్యక్షులు రహీం భాష గారు, కూనవరం సర్పంచ్ ఎనిక సరిత గారు, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్ గారు, కట్టు మల్లారం సర్పంచ్ జగడి ప్రసాద్ గారు, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత గారు, తోగూడెం సర్పంచ్ మడకం కృష్ణ గారు, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు గారు, మండల ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండగ శోభ

- **శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 07 (డిడి9 వార్త):**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక సంజయ్ గాంధీనగర్‌లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ఉత్సాహంతో కనువిందు చేశాయి.

ఈ కార్యక్రమానికి రామగుండం పారిశ్రామిక ప్రాంత ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను వివరించారు. ఆమె మాట్లాడుతూ..., సంక్రాంతి కేవలం పండగ మాత్రమే కాదని, ప్రేమానురాగాలు, అనుబంధాలను మరింత బలపరిచే పర్వదినమని తెలిపారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు పుట్టినిల్లు కాబట్టి, వాటిని నేటి తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

తదనంతరం పాఠశాల చైర్మన్ జోజి రెడ్డి, డైరెక్టర్ అమిత్ రెడ్డి మాట్లాడుతూ..., సంక్రాంతి పండగ యొక్క ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను విద్యార్థులకు వివరించి దిశానిర్దేశం చేశారు.



అనంతరం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ప్రాంగణమంతా భోగి మంటలు, రంగవల్లులు, పతంగుల ఎగురవేత, వివిధ నృత్య ప్రదర్శనలు, రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పండగ వాతావరణాన్ని సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రవి వర్మ, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రావణి, ఏవో సందీప్, తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం అధ్యక్షులు పొలవేణి నరేష్, ఉపాధ్యక్షులు గర్వందుల శ్రీకాంత్ గౌడ్‌తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# గిరిజన గడ్డపై జాతీయ క్రీడా ఘనత...

- **మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి సీతక్క సమక్షంలో పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఏడూర్ల బయ్యారంలో 69వ SGF అండర్–17 జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ ఘన నిర్వహణ.**



**పినపాక, జనవరి 7 (డి డి 9 వార్త)**

పినపాక ఏడూర్ల బయ్యారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 69వ SGF అండర్-17 బాలుర జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి గారు, మంత్రి సీతక్క గారు, పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, భద్రాచలం శాసనసభ్యులు శ్రీ తెల్లం వెంకటరావు గారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటేల్ గారు, ఎస్పీ రోహిత్ రాజు గారు, ఐటీడీఏ పీఓ రాహుల్ గారు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించి, మంత్రివర్యులను, ఎమ్మెల్యేలను ఉత్సాహభరితంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన పినపాక నియోజకవర్గ పరిధిలోని ఏడూర్ల బయ్యారంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం రాష్ట్రానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

**ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ,**

"తెలంగాణ గడ్డపై, ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ క్రీడా విధానానికి నిదర్శనం. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయి. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని తెలిపారు.

**మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ,**

"గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందితే అక్కడి యువతకు సరైన దిశ లభిస్తుంది. ఏడూర్ల బయ్యారంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు జరగడం ఇక్కడి విద్యార్థుల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతుంది. క్రీడలు గెలుపు-ఓటమికే పరిమితం కావు... అవి జీవితానికి అవసరమైన క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని నేర్పుతాయి. తెలంగాణ ప్రభుత్వం గిరిజన యువత ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలకు పెద్దపీట వేస్తోంది" అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మా ప్రాంత ప్రజలకు గర్వకారణం. ఇది కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదు... గ్రామీణ యువతలో దాగి ఉన్న అపారమైన ప్రతిభకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చే గొప్ప వేదిక. గతంలో ఇలాంటి పెద్ద క్రీడా పోటీలు నగరాలకే పరిమితమయ్యేవి. కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం గిరిజన, మారుమూల ప్రాంతాలను కూడా క్రీడా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తోంది. క్రీడల్లో క్రమశిక్షణ, కష్టపాటు, పట్టుదల ఉంటే గ్రామం నుంచే దేశాన్ని శాసించే క్రీడాకారులు తయారవుతారు. పినపాక నియోజకవర్గంలో క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మైదానాలు, ప్రోత్సాహక కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు నా వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇస్తున్నాను. రేపటి రోజుల్లో ఇక్కడి నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ జెండా ఎగరవేసే క్రీడాకారులు రావాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఎస్పీ (ZPSP) పీడీ వీరన్న , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ , క్రీడా అధికారులు, TPCC మెంబర్ చంద సంతోష్ గారు, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పినపాక నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనని. అలాగే ఈ జాతీయ స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ విజయవంతమైన నిర్వహణకు కంది సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నుండి కంది సుబ్బారెడ్డి , వారి తనయుడు విశ్వభారత్ రెడ్డి అవసరమైన సహకారం అందించినందుకు ఈ సందర్భంగా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు....

# శుక్రవారం మహబూబాబాద్ డిపో నుండి మేడారానికి బస్సులు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 7:**



శుక్రవారం నుండి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు డిపో నుండి ప్రతిరోజు ఉ 6:00 గం.లకు ఎక్స్ప్రెస్ బస్సు ను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వి.కళ్యాణి ప్రకటనలో తెలిపారు. ఉ.6 :00గం.లకు బయలుదేరిన బస్సు 9:30 ని.లకు మేడారం చేరుకొని మళ్లీ సాయంత్రం 4:00 గం.లకు బయలుదేరి మహబూబాబాద్ 7:30 గంటలకు చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలిపారు.ప్రస్తుతం పెద్దలకు 260/ రూ.లు,పిల్లలకు 160/ రూ.లుగా టికెట్ ఉంటుందని, మహాలక్ష్మి లకు (ఆడవారికి )ఆధార్ కార్డు ద్వారా ఉచిత ప్రయాణానికి అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.ప్రైవేటు వాహనాల ద్వారా ప్రయాణం ప్రమాదకరమని, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సమ్మక్క సారక్క గద్దెల దగ్గరలో దిగి నేరుగా దర్శనానికి వెళ్ళవచ్చు అన్నారు.ఈ సదవకాశాన్ని మహబూబాబాద్ జిల్లా ప్రజలు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సులను ఆదరించి, బస్సులలో సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరారు.



# జీవో రద్దుకు కృషి చేయాలి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (గార్ల) జనవరి 7:**

మున్నేరు,పాలేరు లింక్ కెనాల్ పై ప్రభుత్వం జారీ చేసిన జీవో 98 ను రద్దు చేసేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి,బిఆర్ఎస్ నాయకురాలు సత్యవతి రాథోడ్ ను రైతు జేఏసీ, అఖిలపక్ష నాయకులు కోరారు.ఈ మేరకు గార్ల లోని బి ఆర్ ఎస్ కార్యాలయానికి ఆమె విచ్చేసిన సందర్భంగా సత్యవతి రాథోడ్ కు అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు, అఖిల పక్ష నాయకులు తెలిపారు. మాజీ జడ్పీ చైర్మన్ ఆంగోత్ బింధు, అఖిల పక్ష నాయకులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కందునూరి శ్రీను, కట్టెబోయిన శ్రీనివాస్, షఫీ, జి సక్రు, జడ సత్యనారాయణ, షఫీ, జంపాల విశ్వ, తారక రామారావు, పాల్గొన్నారు.

# లక్ష్యంతో ముందుకెళితే విజయం తథ్యం

- **ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కన్నవేణి యాదవరాజు**
- **గోదావరిఖనిలో జాతీయ యువజన వారోత్సవాల ప్రారంభం**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 07 (డిడి9 వార్త):**

యువతే దేశ శక్తి, యువతే దేశ సంపద, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందన్న స్వామి వివేకానంద 163వ జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ యువజన వారోత్సవాలను జనవరి 7వతేదీ, 2026 నుండి స్థానిక అడ్డగుంటపల్లి, గోదావరిఖనిలోని శ్రీరామ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ ఎస్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, పెద్దపల్లి జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ జ్యోతి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నతనం నుంచే మంచి అలవాట్లు, సద్గుణాలు, కష్టపడే తత్వం కలిగిన విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుందని, ఇది తాను జీవితంలో అనుభవించిన సత్యమని ఆమె విద్యార్థులకు సందేశమిచ్చారు. మహనీయుల జీవిత గాథలను అధ్యయనం చేస్తే ఎన్నో విలువైన పాఠాలు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కన్నవేణి యాదవరాజు మాట్లాడుతూ..., శ్రమలేని సంపద, తప్పు అలవాట్ల వైపు ఆకర్షితమవుతూ తమ భవిష్యత్తును పాడుచేసుకుంటున్న



విద్యార్థులు సమాజంలో కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను ఆరాధిస్తూ మంచి మార్కులు, మంచి గుణగణాలతో ముందుకు సాగే విద్యార్థుల భవిష్యత్తు తప్పకుండా బంగారు బాటలో ఉంటుందన్నారు. స్వామి వివేకానందులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి జయంతి సందర్భంగా ప్రతి విద్యార్థి ఒక ప్రతిజ్ఞతో జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది లక్ష్మీ టీచర్, కుమార్, సదానందం, రాజమౌళి, శ్వేత, అరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.

# బండిని కలిసిన బిజెపి నాయకులు

**మహాదేవపూర్ జనవరి 7( డిడి 9 వార్త )**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మహాదేవపూర్ మండల నాయకులు బుధవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మహాదేవపూర్ మండలం లోని పలు సమస్యల ను ఆయన దృష్టికి తేగా సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలు పరిష్కరిస్తానని, సంక్రాతి పండుగ తరువాత మహాదేవపూర్ పర్యటన కు వస్తానని హామీ ఇచ్చారు. మహాదేవపూర్ బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శులు బల్ల శ్రావణ్ కుమార్, బొల్లం కిషన్,మండల కార్యదర్శి గోరె శ్రీకాంత్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు బూడే శేఖర్, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు చాగర్ల రవీందర్, నాయకులు కొక్కు రాకేష్,గోక లక్ష్మణ్, పిట్టల మహేష్ తదితరులు ఉన్నారు,



# 57వ డివిజన్ మున్సిపల్ ఎన్నికల బరిలో బీఆర్ఎస్ యువ నాయకుడు

- **ప్రజలే నా కుటుంబం.. సేవే నా రాజకీయ పునాది: అభ్యర్థి బూరుగు వంశీకృష్ణ**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 07 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ తనకు కుటుంబంలాంటిదని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని బీఆర్ఎస్ పార్టీ 57వ డివిజన్ అభ్యర్థి బూరుగు వంశీకృష్ణ అన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించే సేవే తన రాజకీయ పునాదని ఆయన స్పష్టం చేశారు.

డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, నిరుద్యోగ నిర్మూలన, ఉపాధి కల్పన, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి, మహిళా సంక్షేమం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అభివృద్ధిలో మహిళలు, యువతకు తగిన అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలుగా ఉంటాయని పేర్కొన్నారు.

డివిజన్‌లో ఏ సమస్య తలెత్తినా ప్రజల వద్దకే వెళ్లి సమస్యను విని పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని వంశీకృష్ణ హామీ ఇచ్చారు. వృద్ధులు గౌరవంగా జీవించాలి, మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం అందాలి, పేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఆలోచనతో ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన తెలిపారు.

రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 57వ డివిజన్ నుండి పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన వంశీకృష్ణ, ప్రజల నమ్మకమే తన బలమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పనిచేస్తానని ఆయన మాటిచ్చారు.




# ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రచించిన డీఎస్సీ కంటెంట్ పుస్తకం ఆవిష్కరణ

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 07 (డిడి9 వార్త):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝూ అధ్యాపక బృందంతో కలిసి స్థానిక రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝూ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ ప్రొఫెసర్ డి.ఏ. పద్మావతి గారు సంయుక్తంగా రచించిన డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్)తెలుగు అకాడమీ ప్రచురించిన కంటెంట్ పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... డియస్సి ఉద్యోగార్థుల కోసం ఉపయోగకరమైన కంటెంట్ పుస్తకాన్ని రచించినందుకు ప్రిన్సిపల్ జై కిషన్ ఓఝూ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు మరియు ఉద్యోగార్థులకు ఉపయోగపడే పుస్తకాలను మంచి విద్యావేత్తలు మరింతగా రచించాలని ఆకాంక్షించారు. తాను రచించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సందర్భంగా ప్రొఫెసర్ జై కిషన్ ఓఝూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివ రావు, స్టాఫ్ సెక్రటరీ డా. జి. సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఏం. నరేష్, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ బి. తిరుపతి పాల్గొన్నారు.







# సింగరేణి కంపెనీ స్థాయి హాకీ పోటీల్లో శ్రీరాంపూర్ ఏరియా విజేత

- **జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో హాకీ ఫైనల్ మ్యాచ్**
- **బహుమతులు అందజేసిన ఆర్జీ-1 జియం డి. లలిత్ కుమార్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 07 (డిడి9 వార్త):**

వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపీఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి హాకీ క్రీడా పోటీలు జవహర్‌లాల్ నెహ్రూ క్రీడామైదానంలో గత రెండు రోజులుగా హోరాహోరీగా కొనసాగి, ఈరోజు ఫైనల్ మ్యాచ్‌తో ఘనంగా ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో శ్రీరాంపూర్ ఏరియా జట్టు, మందమర్రి-బెల్లంపల్లి ఏరియాల జట్టుతో తలపడగా, ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలో శ్రీరాంపూర్ ఏరియా హాకీ క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. మందమర్రి-బెల్లంపల్లి ఏరియాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఫైనల్ మ్యాచ్ ముగింపు వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ మరియు ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై, విజేతలుగా నిలిచిన శ్రీరాంపూర్ ఏరియా జట్టుకు కంపెనీ స్థాయి హాకీ ట్రోఫీ 2025-26తో పాటు బహుమతులను అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన మందమర్రి-బెల్లంపల్లి ఏరియాల జట్టుకు కూడా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జియం డి. లలిత్ కుమార్ గారు మాట్లాడుతూ..., గత రెండు రోజులుగా హోరాహోరీగా సాగిన సింగరేణి స్థాయి హాకీ వార్షిక క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన శ్రీరాంపూర్ ఏరియా జట్టుకు అభినందనలు తెలిపారు. అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన మందమర్రి-బెల్లంపల్లి ఏరియాల జట్టుతో పాటు ఇతర ఏరియాల క్రీడాకారులు కూడా ఎంతో నైపుణ్యంతో ఆడారని ప్రశంసించారు. గెలుపు-ఓటములు సహజమని, ఈ తరహా క్రీడా పోటీలు జీవితంలో ఎదుగుదలకు, ఆత్మస్థైర్యానికి దోహదపడతాయని తెలిపారు. ఓడిన వారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని లోటుపాట్లను సవరించుకొని ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి స్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన శ్రీరాంపూర్ ఏరియా జట్టును కోల్ ఇండియా స్థాయి హాకీ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. అక్కడ కూడా తమ ప్రతిభను చాటుకుని సింగరేణి ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్.ఓ.టు జియం కే. చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ఏ. సురేష్, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఇ. మనోహర్, అధికారుల సంఘం ప్రతినిధి పెరుమాళ్ల శ్రీనివాస్, డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ కార్యదర్శి హనుమంతరావు, సీనియర్ పివో శ్రావణ్ కుమార్, అధికారులు ఆనంద రావు, ఎం. వీరారెడ్డి, లేడీస్ క్లబ్ కార్యదర్శి శిరీష చంద్రశేఖర్, సేవా కార్యదర్శులు బీనా సింగ్, రజిత, కోశాధికారి కళ్యాణి, విజయ్ ప్రసాద్, రెఫరీలు ఎండీ. అలియాస్ ఖాన్, అరిపుల్లా ఇమామ్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు కార్పొరేట్ పోనెట్, జాన్ వెస్లీ, పర్స శ్రీనివాసులు, అశోక్, నరేంద్ర రెడ్డి, హెచ్. రమేష్, కోఆర్డినేటర్ సామల సత్యనారాయణతో పాటు సింగరేణి స్థాయి అన్ని ఏరియాల హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.


# సర్పంచ్ ను పదవి నుంచి తొలగించాలి

**భూపాలపల్లి జనవరి 7 ( డిడి 9 వార్త )**

అక్రమంగా కుల ధ్రువీకరణ పత్రం పొంది సర్పంచిగా గెలుపొందిన కాటారం మండలం గుండ్రాత్ పల్లి గ్రామ సర్పంచ్ ను వెంటనే పదవి నుంచి తొలగించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడురవి పటేల్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం లో బుధవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ

కాటారం మండలం గుండ్రాతిపల్లి గ్రామ సర్పంచ్ తోటపల్లి సావిత్రి ని తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ గ్రామ సర్పంచ్ బీసీ జనరల్ కు కేటాయించబడగా,రెడ్డిగాండ్ల కులానికి చెందిన తోటపల్లి సావిత్రి అక్రమంగా బీసీ కులధ్రువీకరణ పత్రంను రేగొండ మండలం నుండి పొందినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయమై రేగొండ మండల ఎమ్మార్వో ను సంప్రదిస్తే స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంపై సమగ్ర విచారణ జరిపించాలని, ఎమ్మార్వో, ఆర్ఐ లతో పాటు బాధ్యులైన ఇతర అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో గెలుపొందిన తోటపల్లి సావిత్రి సర్పంచ్ పదవిని వెంటనే రద్దు చేసి,రెండవ స్థానంలో నిలిచిన గోనె ముకుందంను సర్పంచ్‌గా ప్రకటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట

నాయకులుఇనుగాల ప్రణయ్ రాజ్, మోటపోతుల సమ్మయ్య, కొత్త మహేష్, అనిల్, గోనె ముకుందం తదితరులు ఉన్నారు.



# గోదావరి నది సమీపంలో సమ్మక్క–సారలమ్మ గద్దెలను పునఃనిర్మాణం

**డిడి9వార్త / రామగుండం జనవరి 8:**

స్థానిక భక్తుల సౌకర్యార్థం, భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక వారసత్వంగా నిలిచే విధంగా గద్దెల పునఃనిర్మాణ పనులను ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసినట్లు తెలిపారు. రాబోయే సమ్మక్క-సారలమ్మ జాతర వేడుకలను భక్తుల పాల్గొనటానికి అనుగుణంగా, అద్భుతంగా, సమగ్ర ఏర్పాట్లతో నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. జాతర సందర్భంగా ఆకస్మిక జనసంచారం, భద్రత, తాగునీరు, విద్యుత్, శానిటేషన్ తదితర సౌకర్యాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అధికారులతో సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# అట్టహాసంగా ప్రారంభమైన 69వ జాతీయస్థాయి అండర్–17 బాలుర కబడ్డీ పోటీలు

- క్రీడల్లో గెలుపు–ఓటములు సహజం, క్రీడా స్ఫూర్తే ముఖ్యం : మంత్రి వాకాటి శ్రీహరి
- గెలుపులో ఆనందాన్ని, ఓటమిలో పాఠాలను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలి : మంత్రి సీతక్క




**పినపాక, జనవరి 7 (డి డి 9వార్త)**

పినపాక , బయ్యారం 69వ జాతీయస్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి & మత్స్య, క్రీడలు & యువజన సేవల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా & శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ తదితరులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకాటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు ప్రధాన కూడలి నుంచి సీఎం టార్చ్ ర్యాలీని మంత్రి వాకాటి శ్రీహరి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరి ని ఆకట్టుకుంది.అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి “ఈస్ట్ ఆర్ వెస్ట్ - ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్ - బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై” అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ క్రీడా సంభరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అని, మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయని అన్నారు. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని, గెలుపు -ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. ఈ పోటీల ద్వారా బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు. వాజపేయి ప్రధానమంత్రిగా వున్న కాలంలో భారత్ -పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా “గెలుపు - ఓటములకన్నా మనసులు గెలుచుకొని రావాలి” అన్న సందేశాన్ని గుర్తు చేస్తూ, బయ్యారానికి వచ్చిన క్రీడాకారులు కూడా ఇక్కడి ప్రజల మనసులు గెలుచుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం వారు సుమారు ఆరు నెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపు -ఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తప్పిదాలతో ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా, గెలుపు ఇచ్చే ఆనందాన్ని, ఓటమి ఇచ్చే పాఠాలను జీవితానికి తీసుకెళ్లాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మారుమూల గిరిజన ప్రాంతమైన బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇది మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింతగా పెరుగుతుందని, క్రీడల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్డే,సర్పంచ్ చంద్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు....



# సింగరేణి కార్మిక నాయకుల ముఖ్య సమావేశం

**డిడి9వార్త/ రామగుండం జనవరి 8:**

పోతనకాలనీ సింగరేణి కార్మిక నాయకులతో బొచ్చు శంకర్ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జననేత, టీపీసీసీ,నాయకులు పెరుక శ్యామ్ నాయకత్వంపై విశేష చర్చ జరిగింది. పెరుక శ్యామ్ ని మరింత చురుకుగా రాజకీయ రంగంలో ముందుకు తీసుకెళ్లి, వారి నాయకత్వాన్ని బలపరచి, భవిష్యత్తులో ప్రజా నాయకుడిగా మరియు ఎంపీగా చూడాలనే నిర్ణయాన్ని సమావేశంలో పాల్గొన్న సింగరేణి కార్మిక నాయకులు ఏకగ్రీవంగా తీసుకున్నారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల సమస్యలు, దళిత వర్గాల ఆశలు-ఆకాంక్షలపై విస్తృతంగా చర్చ జరిగింది. కార్మికుల హక్కులు, సామాజిక న్యాయం సాధనలో శ్యామ్ నాయకత్వం కీలకమని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, సింగరేణి కార్మిక నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



# ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళా సంఘాల సమావేశం

**డిడి9వార్త / రామగుండం జనవరి 8:**

ఈరోజు ఉదయం స్థానిక గాంధీనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళ బిగ్ బాస్ స్వశక్తి సహకార సంఘాల మహిళలతో సమావేశమైన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. స్వశక్తి సహకార సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆత్మవిశ్వాసంతో నిలబడుతున్నారని అభినందించారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సాధికారతే తన ప్రధాన లక్ష్యమని, ఎల్లప్పుడూ స్వశక్తి సంఘాల వెంట ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో స్వశక్తి సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.






# లారీల అతి వే(ఆ)గం

- ప్రధాన కేంద్రాల్లో సైతం భీభత్సం
- ప్రజల గమనానికి ప్రశ్నగా మారిన లారీల ఆగమనం
- గోదావరి నదిలో ఇసుకంతా మాయం..ఇండ్లన్నీ దుమ్ము మయం
- యమ పాశాలుగా మారిన భారీ ఇసుక లారీలు..
- అతివేగం ప్రమాదకరం.. లారీలకు మాత్రం వర్తించదీ వాక్యం
- లారీల వేగాన్ని నియంత్రించని అధికార యంత్రాంగం
- జనావాసాలున్న ప్రాంతాల్లో సైతం తగ్గని లారీల వేగం
- లారీల దుమ్ముతో ప్రాణాలు విలవిల
- ఇసుకపై అసురులకన్నా అధికారుల శీత కన్ను..
- రోజు వందల లారీలు ఎంట్రీ గ్యారంటీ.. ప్రాణాలకు నో గ్యారంటీ
- అవినీతికి అడ్డగా మారిన చర్ల నది ఒడ్డు..

**చర్ల, జనవరి 7 (డిడి 9 వార్త)**

స్థానిక సంస్థల ఎన్నికల పుణ్యమా అని మండలంలోని ప్రజలు కొంతకాలం హాయిగా ఊపిరి పీల్చుకున్నారు..ఎన్నికల ప్రక్రియ ముగిసిందో లేదో మళ్లీ పాత కదే మొదలు.. కథ కంచికి మనం ఇంటికి అన్నట్లుగా కొంతకాలం ప్రశాంతంగా జీవితం గడిపి, స్వేచ్ఛగా రోడ్లపైకొచ్చి, స్వచ్ఛమైన గాలిని పీల్చిన జనానికి మళ్ళీ మొదలైన ఇసుక లారీల రాకతో నరకాన్ని తలపిస్తూ, ఒకేసారి ఒడ్డున పడ్డ చేపలా గిలగిలా కొట్టుకునే పరిస్థితి నెలకొన్నదన్నారు.. ఇసుక లారీలు రోడ్ల పైకి రావడం ప్రజలు ఇంటికే అంకితమవడమనేది ప్రస్తుతం జరుగుతున్న తంతని వాపోయారు. రోజు వందల లారీల ఆగమనం కారణంగా రోడ్లన్నీ రణరంగంగా మారి యుద్ధ భూమిని తలపిస్తున్నాయి. రోడ్లకు ఇరువైపులా లారీలు మాత్రమే సంచరిస్తుంటే వాహనదారులు, పాదచారులు ఆ రద్దీలో ప్రయాణం సాగించలేక ఒకపక్కకు ఆగి వాహనాన్ని నిలిపి వేచి ఉండాల్సిందే, కాదని కాలు పెడితే పద్మవ్యూహంలో చిక్కుకుపోయిన అభిమన్యుడిలా కదలలేని అయోమయ స్థితి. గతంలో అనేక మార్లు లారీల మధ్యలో వాహనాలు ఇరుక్కుపోయి గంటలుగంటలు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిన దాఖలాలు




లేకపోలేదు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆర్టీసీ బస్సులు చివరకు అత్యవసర సేవలనందించే అంబులెన్సు లే ఇరుక్కుపోయి కదల్లేని స్థితి ఇక మనల్ని అడిగిందెవరని వాహనదారులు వాపోతున్నారు. ఇసుక లారీల కారణంగా రహదారులన్నీ దెబ్బతిని అధ్వాన్నంగా మారి ప్రజలు రోడ్డుపైకి రావాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. లారీల వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా ప్రజల కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ప్రధాన రహదారులన్నీ వ్యాపారాల పేరుతో రోడ్లను ఆక్రమించి, చట్టాలను ఉల్లంఘించి వ్యాపార కార్యకలాపాలు జోరుగా సాగిస్తున్న క్రమంలో షాపులకు ముందు నిలిపిన వాహనాలు,రోడ్ల పైన వెళ్లే వాహనాలు వెరసి సామాన్య ప్రజలకు రోడ్డు మీద నడవడానికి కూడా చోటే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆక్రమణల విషయంలో పలుమార్లు పలు పత్రికలలో కథనాలు ప్రచురితమైన ఏమాత్రం స్పందించకుండా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు కూడా దీనికి ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. రోడ్ల పక్కన వ్యాపారాలు నిర్వహించే చిరు వ్యాపారుల షాపుల్లో దుమ్ము,ధూళి చేరిన కలుషితమైన ఆహారం తిని చాలామంది చిన్నారులు, పెద్దలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారన్నారు. దుమ్మెత్తి పోస్తూ అతి వేగంతో రోడ్లపై దూకుడుగా పరుగులు తీస్తున్న లారీలకు ముందు వెళ్తున్న వాహనాలను భయభ్రాంతులకు గురి చేసేలా పెద్దపెద్దగా హారన్ శబ్దాలు చేస్తూ మనుషుల మీదకు దూసుకొచ్చే విధంగా లారీలను నడుపుతుంటే ఆ శబ్దానికి వాహన చోదకుల ఒళ్ళు జల్లుమని వెన్నులో వణుకు పుట్టించే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేగంగా లారీలు రోడ్ల మీద వస్తుంటే ఎదురుగా వచ్చే వాహనదారులకు యముడే ఎదురుగా వస్తున్నాడేమోనని తలపించేలా గుండెలు గుబేలుమని ప్రాణాలు గాల్లో కలిసిపోతాయేమో అనే భావన కలుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండలంలో పలు చోట్ల లారీలు బోల్తా పడడం, ప్రమాదాలకు గురవడం, ఒకదానికొకటి ఢీకొనడం,పలువురు గాయల పాలవ్వడం లాంటి ఘటనలు అనేక మార్లు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు తప్పనిసరిగా ఇసుక లారీలు సంచరించే రహదారులను ముఖ్యంగా జనావాసాలు ఉండే ప్రాంతాలలో తప్పనిసరిగా ప్రతిరోజు నీటితో తడుపుతూ దుమ్ము, ధూళి లేవకుండా ఉండేలా ప్రణాళికను తయారు చేసుకోని, దానిని అమలు పరిచే విధంగా పూనుకోవాలని ధ్వజమెత్తారు. కనుక వీటిని దృష్టిలో ఉంచుకొని లారీల వేగాన్ని తగ్గించే దిశగా కృషి చేయాలని, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అతివేగాన్ని నియంత్రించి తక్కువ వేగంతో లారీలను నడిపే విధంగా లారీ డ్రైవర్లకు అలాగే వాహన యజమానులకు తగు సూచనలు ఇవ్వాలని స్థానికులు కోరుకుంటున్నారు. ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న తరుణంలో మండల రెవిన్యూ ,పోలీస్, పంచాయతీ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి తక్షణమే తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# సింగిరెడ్డి పల్లిలో ఆర్జీ–1 ఏరియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 07 (డిడి9 వార్త):**

రామగుండం ఏరియా-1 పరిధిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ సూచన మేరకు ఈరోజు సింగిరెడ్డి పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.



ఈ మెడికల్ క్యాంప్‌కు ఆర్జీ-1 ఎస్.ఓ.టు జియం శ్రీ కే. చంద్రశేఖర్ గారు ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., సింగరేణి ప్రభావిత గ్రామమైన సింగిరెడ్డి పల్లిలోని గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగరేణి సంస్థ ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ వైద్య శిబిరంలో సీజనల్ వ్యాధులకు సంబంధించి బీపీ, షుగర్ తదితర పరీక్షలను నిర్వహించి మొత్తం 103 మందికి వైద్య పరీక్షలు చేసి, జ్వరం, జలుబు వంటి వ్యాధులకు తగిన మందులను ఉచితంగా అందజేశారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని అనారోగ్య సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ గారు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కారం పద్మ, డాక్టర్ సుప్రియా, జిడీకే-11 గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, డిజియం ఎస్టేట్ కుమారస్వామి, సర్పంచ్ జూల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గాదావేన రమేష్, పర్యావరణ పరిరక్షణ అధికారి వేణు, ఎస్టేట్ అధికారి సాంబశివరావు, సంక్షేమాధికారులు శ్రీనివాస్, రవీందర్‌తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ లో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం

**చిట్యాల జనవరి 7 (డిడి 9 న్యూస్ )**

చిట్యాల మండల కేంద్రంలోని నాలుగు ,ఐదవ అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం నాడు ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి , ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ లు హాజరైనారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని సూపర్ వైజర్ జయప్రద వివరించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆట,పాట, కథ ద్వారా క్రమశిక్షణతో కూడిన ఎల్కేజీ,



యూకేజీ నర్సరీ సంబంధించిన విద్యను బోధించి ప్రైమరీ స్కూల్ కు సంసిద్ధులుగా తయారు చేయడం, రుచిగా, వేడిగా, క్వాలిటీ, క్వాంటిటీ ప్రకారం తల్లులకు, పిల్లలకు భోజనం పెట్టడం పిల్లల బరువులు తీయడం, లోప పోషణ గుర్తించడం బాలమృతం, కోడి గుడ్ల పంపిణీ చేయడం, కిశోర బాలికలకు, పల్లి పట్టీలు ఇవ్వడం, బాల్యవివాహాలు, అక్రమ రవాణా, దత్తత, అనాథ బాలబాలికలను గుర్తించి హాస్టల్లో చేర్పించడం జరుగుతుందని వివరించారు. హై స్కూల్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే ప్రైవేట్ స్కూల్స్ కు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని అప్పుడే పిల్లలందరూ అన్ని రంగాలలో ముందంజలో ఉంటారని వివరించారు. ముగ్గురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి పల్లి పట్టీలు, బాలమృతం పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు తౌటమ్ నవీన్, మైదం శ్రావ్య , అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, జ్యోతి, ఏఎన్ఎం సుమలత లతో పాటు ఆశ వర్కర్,మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు, ఉప సర్పంచులకు ఘన సన్మానం

**వాజేడు జనవరి 7 (డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ఎంపీపీ యూపీఎస్ లక్ష్మీపురం పాఠశాలలో ఈరోజు నూతనంగా ఎన్నికైన చింతూరు గ్రామపంచాయతీ, అయ్యవారి పేట గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరిక రామన్న నాయక్ మాట్లాడుతూ పాఠశాల ప్రస్తుత స్థితిగతులు, అవసరాలను నూతన ప్రజా ప్రతినిధులకు సవివరంగా వివరించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు స్పందిస్తూ, రాబోయే ఐదు సంవత్సరాలలో పాఠశాలకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించి, గ్రామంలోని విద్యార్థులకు అత్యున్నత విద్య అందించడంలో భాగస్వాములమవుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా లక్ష్మీపురం పాఠశాలకు రూ.3000 విలువైన సౌండ్ సిస్టంను జనవరి 26న కానుకగా అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



యాజమాన్య కమిటీ సభ్యులు గొంది లక్ష్మి, దేవ కరుణ, సతీష్‌కుమార్, సంధ్యతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.

# హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదు: సిఐ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (మరిపెడ బంగ్లా)జనవరి 7:**

హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని మరిపెడ బంగ్లా సి ఐ రాజ్ కుమార్ అన్నారు. రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మరిపెడ బంగ్లాలో నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేనటువంటి వాహనాలను సీజ్ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేవారు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని సీఐ సూచించారు. ఎస్సైలు వీరభద్రరావు, కోటేశ్వరరావు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవికి పోటీ

**మహాదేవపూర్ జనవరి 7 ( డిడి 9 వార్త )**



మహాదేవపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా తాను పోటీలో ఉంటున్నట్టు మద్దులపల్లి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత బుధవారం నాడు ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో నిరుపేదలు, బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం నిత్యం ప్రజాసేవలో కొనసాగుతానని ఆమె పేర్కొన్నారు. మండలంలోని సర్పంచులు తనకు సహకరించి మద్దతు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అంబటి శంతయ్య

**చింతకాని,జవనరి07,(డీడీ9 వార్త):**



ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షన్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ఎంపికైయ్యారు. స్వతహాగా రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చిన అంబటి సామాజిక సేవాకార్యక్రమాలలో ముందుండేవాడు. ఉపాధ్యాయ సమస్యల మీద,రిటైర్డ్ ఉపాధ్యాయుల సమస్యల మీదపోరాటాలు చేశారు. హైదరాబాద్ ధర్నాలతో పాటు జిల్లా కేంద్రాలలో జరిగే ధర్నాల్లో కూడా చురుకుగా పాల్గొనడంతో రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నామినేట్ చేసింది. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మధుకి,ప్రధాన కార్యదర్శి వెంకట నరసయ్యకి,జిల్లా అధ్యక్షులు వైవికి అంబటి శాంతయ్య తజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా శాంతయ్య మాట్లాడుతూ రిటైర్ అయిన పెన్షనర్ సమస్యల మీద తాను దృష్టి పెట్టివాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అంబటి శంతయ్య తెలిపారు.



# సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ నియామకం సన్మానం

**డిడి9వార్త / రామగుండం జనవరి 8:**

రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నిల్లో బార్ కౌన్సిల్ సభ్యులు గా పోటీ చేస్తున్న గోకుల్ రామారావ్ , వారి అభ్యర్థిత్వ మద్దతు కోరడం కోసం గోదావరిఖని బార్ అసోసియేషన్ కి రావటం జరిగింది. అదే విధంగా సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులైన బలమూరి అమరేందర్ రావు ని, సిరిగ సంజయ్ కుమార్ ని, మహేశ్వరం రాగిణి ని, రాగం శ్రీధర్ ని సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ 2026, డైరీ ని ఆవిష్కరించిన డిఇఓ సిద్ధార్థ రెడ్డి

- **ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్టియు టిఎస్ లక్ష్యం**
- **పి ఆర్ టి యు టి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పి ఆర్ టి యు టి ఎస్ ములుగు జిల్లా శాఖ 2026 క్యాలెండర్ మరియు డైరీని జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ మరియు పాఠశాల విద్యను బలోపేతం చేయుటకై ఉపాధ్యాయులు తమ వంతు కృషిగా ప్రతి విద్యార్థికి కనీస సామర్థ్యాల సాధనకై కృషి చేయాలని అదేవిధంగా ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని వారు కోరారు. అందుకు కావలసిన అవసరాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ కోకిల శ్రీరంగం మాజీ జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్ సీనియర్ సభ్యులు సూర్యనారాయణ మోహన లాల్ ములుగు మండల అధ్యక్షులు సాని కొమ్ము ముకుంద రెడ్డి ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి శివప్రసాద్ వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి వాల్మీకి కమలాకర్ రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షురాలు వర ప్రభావతి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి మల్లయ్య మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుఏ ప్రమీల జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య జిల్లా కార్యదర్శి అనసూర్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లికొండ శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి దేముద్దీన్ జిల్లా కార్యదర్శి అబ్బు సత్యనారాయణ బద్రు బద్రునాయక్ లక్ష్మయ్య ఎస్ ఓ ఎస్ లు రవీందర్ చందర్ సింగ్ సోమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాన్ని అభివృద్ధి చేస్తాం

**చిట్యాల జనవరి 7 (డిడి 9 న్యూస్ )**

చిట్యాలలో గ్రంథాలయం నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే సహకారం తో నిర్మించేందుకు కృషి చేస్తానని

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోటరాజు బాబు అన్నారు. బుధవారం నాడు ఆయన గ్రంథాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో వసతులు, పాఠ్యపుస్తకాలు ,దినపత్రికలు పాఠకులకు కావలసిన పుస్తకాలు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ భవనం లేక గ్రామపంచాయతీలో నడుస్తున్నందున వెంటనే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో పక్కా భవన నిర్మాణాన్ని చేపడుతామని, గ్రంథాలయంలోనిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారి కోసం పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని నిరుద్యోగులు యువకులు, విద్యార్థిని ,విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని విజ్ఞానవంతులై ఉన్నతంగా ఎదగాలని కోరారు. స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్,సర్పంచ్ తౌటం లక్ష్మి,, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యుడు తవుటం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా సదస్సు

- **రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరి బాధ్యత : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**

**డిడి9వార్త /రామగుండం జనవరి 8:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి ఐటీఐ కాలేజీలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని కట్టుబాటుగా పాటిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణాపాయాలు, అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డుపై ఉన్న సూచిక బోర్డుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డును దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారుల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను తాము పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు మరియు మిత్రులు కూడా వాటిని పాటించేలా ప్రోత్సహించాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో డీటీఓ రంగారావు, ఏఎంవీఐ మధు, ఎస్ఐ సహదేవ్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన భద్రాచలం ఎమ్మెల్యే

**వాజేడు, జనవరి 7 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి పథకం కింద 37 మంది లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. వాజేడు మండలానికి తొలి విడతగా 900 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల గృహ స్వప్నాలను సాకారం చేశామని, అలాగే మండలంలో మిగిలి ఉన్న అర్హులైన వారందరికీ రెండో విడతలో కూడా ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులు ఎవరూ అధైర్యపడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వాజేడు మండల తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో విజయ, ఆర్ఐ కుమార స్వామి, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించాలి: ఎం వి ఐ.

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 7:**

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలో ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు వాహన డ్రైవర్లకు ప్రమాదకరమైన డ్రైవింగ్ మరియు అతివేగం వల్ల కలిగే నష్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయి చరణ్ వెంకట్ రెడ్డి అన్నారు.





## మారోనికి ఘనంగా నివాళులర్పించిన సర్పంచ్ బానోత్ జ్యోతి

**బోనకల్, జనవరి 7,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని గిరిజన తండాలో గుగులోత్ మారోని గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆమె మృతదేహానికి సర్పంచ్ బానోత్ జ్యోతి, సర్పంచ్ బానోతు కొండ తోపాటు వార్డు మెంబర్లు కలిసి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . అనంతరం ఆమె మరణించిన వివరాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నివాళులర్పించిన వారిలో 10వ వార్డ్ మెంబర్ తాళ్లూరి జ్యోతి, మండల మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు, బి ఆర్ఎస్ నాయకులు గుగులోతు శ్రీను,జరపలా శివకృష్ణ, షేక్ బాజీ, గుగులోతు స్వామి తదితరులు ఉన్నారు.

# వెల్లువిరిసిన సేవా భావం..

- పేద విద్యార్థులకు దుప్పట్లు,గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ
- గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ




**జనవరి 07 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ, ఖమ్మం వారు వెంకటాపురం మండలంలోని జిల్లా కాలనీ ,టేకులబోరు, మంగవాయి, ముక్కునురుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలూబక, బర్రెబొంద , ఎదిర గ్రామాలలోనీ జి యస్ యస్ చైల్డ్ కేర్ సెంటర్ నీ 800 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు, దుప్పట్లు, గిఫ్ట్ ప్యాకెట్లు , ఆట బొమ్మలను

మొర్రవానిగూడెం జి యస్ యస్ చైల్డ్ కేర్ సెంటర్ లో పాఠశాల ఉపాధ్యాయులు దీలిప్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని . గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను పిల్లల తల్లి తండ్రులు అభినందించారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో పిల్లలకు ఫ్రీగా ట్యూషన్ చెప్పడం పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాట వేయడానికి గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు . ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.

పల్లె ప్రాంతాల్లో పేద విద్యార్థుల పట్ల ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ మారినేని జాకబ్ గారిని ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణారెడ్డి, రాము, సతీష్, చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేష్, సొలోమోన్, జయరాజు, రామ్మూర్తి, యోసేపు, బాబు, సుధాకర్ , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన రోడ్డు పనులను పరిశీలించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు

**బోనకల్,జవనరి05,(డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సహకారంతో బోనకల్నుంచి ఆళ్లపాడు వయా మధిర డబల్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది, ఈ పనులను ఆల్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి సూపర్వైజర్ మురళిని వివరాలు అడిగి తెలుసుకున్నారు,రోడ్డు పనులు శరవేగంగా చేపడతామని రెండు మూడు నెలల్లోనే రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు,పక్షపాతం లేకుండా రోడ్డు పనులకు రైతులు అందరూ సహకరించి





మన గ్రామ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా తెలియజేసుకుంటూ ఎన్నికల్లో గెలుపు ఓటమి సహజమని,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు రాజకీయాలకతీతంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు,గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అతి కొద్ది రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు,ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు,మండల కాంగ్రెస్ నాయకుడు పార వెంకట మోహన్ రావు,తోటకూర వెంకటేశ్వరరావు, దొంతే బోయిన వెంకయ్య,టిడిపి గ్రామ శాఖ మరీదు బరకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామాలయాన్ని దర్శించుకున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

**భద్రాచలం, జనవరి 7 (డిడి9 వార్త )**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని బుధవారం సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం అందజేయగా శాలువతో సత్కరించి దేవస్థానం తరపున జ్ఞాపికను దేవస్థానం ఈవో కె.దామోదరరావు అందజేశారు. అదేవిధంగా రాపత్తు సేవల్లో భాగంగా రామయ్యకు పంచాయతీ కార్యాలయంలో రాపత్తు సేవ నిర్వహించారు.





# పన్నూర్‌లో చిన్నారి తొలి పుట్టినరోజు వేడుకలు – పాల్గొన్న తొట్ల తిరుపతి యాదవ్

**మంథని, జనవరి 7(డిడి 9 వార్త);**


రామగిరి మండలం, పన్నూర్ గ్రామంలోని సాయిరాం గార్డెన్‌లో బేగంపేట్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ పోతర వేణి శంకర్ మనవరాలి మొదటి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, ఆమె తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా వేడుకలను నిర్వహించారు

# మోతె కు దక్కిన అరుదైన అవకాశం

- జాతీయ శిభిరానికి ఎంపికైన ఎడపల్లి సర్పంచ్ నీలారాణి



మహాదేవపూర్ జనవరి 7 (డిడి 9 వార్త ) మహారాష్ట్ర లోని పూణే లో రెండు రోజుల పాటు జరిగే మోడల్ ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయత్ ( ఎం డబ్ల్యూ ఎఫ్ జీ పి ) జాతీయ శిబిరానికి మండలం లోని ఎడపల్లి గ్రామ సర్పంచ్ మోతే నీలారాణి ఎంపికయ్యారు.తెలంగాణ నుంచిఎంపికైన 8 మంది సర్పంచుల్లో నీలారాణి ఒక్కరు కావడం విశేషం. గురు, శుక్ర వారాల్లో జరిగే శిబిరంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆమెకు బుధవారం నాడు శంషాబాద్ విమానాశ్రయం లో అభిమానులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ గా తొలి సారి ఎంపికైన నాకు జాతీయ శిబిరం లో పాల్గొనే అవకాశం దక్కడం గ్రామ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమే అన్నారు. ఎంపిక చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి తో పాటు, ఐటి మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.




# నర్సరీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మంగమ్మ

**బోనకల్,జవనరి07,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని రామాపురం గ్రామపంచాయతీలో బుధవారం నర్సరీలోని బ్యాగ్ ఫిల్లింగ్ పనులు మొదలు పెట్టారు .ఈ బ్యాగ్ ఫిల్లింగ్ పనులను గ్రామ రామాపురం గ్రామ సర్పంచ్ మంద మంగమ్మ కొబ్బరి కాయ కొట్టి పనులను మొదలుపెట్టారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ గార్లపాటి ప్రభాకర్, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

# ముత్తారంలో రైతులకు అందుబాటులో యూరియా

**మంథని, జనవరి 7(డిడి 9 వార్త);**

ముత్తారం మండలంలోని రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మండల పరిధిలోని PACS, ARSK (ఆగ్రోస్ రుతు సేవ కేంద్రాలు)తో పాటు ప్రైవేటు డీలర్ల వద్ద మొత్తం 4,000 యూరియా బస్తాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అవసరమైన రైతులు సంబంధిత యాప్ ద్వారా నమోదు చేసుకుని తమకు సమీపంలోని కేంద్రాల్లో యూరియాను పొందవచ్చని సూచించారు. యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతులు తమ ప్రాంతానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవచ్చని, లేకపోతే యాప్‌పై అవగాహన ఉన్న రైతుల సహకారంతో యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమయానికి ఎరువులు పొందాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.





# భద్రాచలం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**వాజేడు, జనవరి 7 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీ ప్రజలు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు పూలు చల్లుతూ హారతులు పట్టి ఆహ్వానించారు. గ్రామ పెద్దలు సంప్రదాయ చలువతో ఎమ్మెల్యేను సత్కరించారు. పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఘనంగా సన్మానించారు. అనంతరం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ వర్మ ఆధ్వర్యంలో పెద్ద గొల్లగూడెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దంతులూరి ప్రసాదు, బాబు రాజు, జగన్నాథ్, కళ్యాణ్ బాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు, చెన్నం ఎల్లయ్య, మాజీ జెడ్పిటిసి తల్లాడి పుష్పలత, దుర్గాప్రసాద్, ఎస్.కె. ఖాజావలి, బంధం కృష్ణ, నల్లగాసి రమేష్, సర్పంచులు సుమతి, కళ్యాణి, స్వరూప, విజయబాబు, భరత్ కుమార్, కృష్ణబాబు, జయబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా వినయ్ నాయక్

**మంథని, జనవరి 7 (డిడి 9 వార్త);**



మంథని ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా ఎం. వినయ్ నాయక్ బుధవారం బాధ్యతల స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన రేంజ్ ఆఫీసర్ రమేష్ రాథోడ్ లాంగ్ లీవ్ లో వెళ్లడంతో ఇక్కడే పనిచేస్తున్న డిఆర్ఓ రమేష్ గత కొన్ని రోజులుగా ఇన్చార్జి ఎఫ్ ఆర్ ఓ గా పనిచేశారు. ప్రస్తుతం పెద్దపల్లి స్టైకింగ్ ఫోర్స్ లో పనిచేస్తున్న వినయ్ నాయక్ ను మంథని ఇంచార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బదిలిచేయడంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వినయ్ నాయక్ ను సెక్షన్ ఆఫీసర్లు నరసయ్య, అఫ్జల్ అలీ, సోని కిరణ్, బీట్ ఆఫీసర్లు రాంసింగ్, ప్రదీప్, శ్రీకాంత్, పవన్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లారం సర్పంచ్ భర్త గుండె పోటుతో మృతి

**మంథని, జనవరి 7 (డిడి 9 వార్త):**



ఇటీవలే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పొట్ల లక్ష్మి భర్త పొట్ల వెంకటి గుండె పోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మంథని మండలం మల్లారం గ్రామ సర్పంచ్ పొట్ల లక్ష్మీ భర్త వెంకటి హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో కలివిడిగా ఉండే అటువంటి వెంకటి మృతి చెందడం పట్ల గ్రామస్తులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. సర్పంచ్ గా పొట్ల లక్ష్మీ గెలవడంలో భర్త వెంకటి కీలకపాత్ర పోషించారు. పొట్ల వెంకటి సింగరేణి ఉద్యోగి.

# మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ముత్తారం అభివృద్ధి దిశలో ప్రయాణం

- **అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత పుట్ట మధుకు లేదు**
- **జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం**




**ముత్తారం, జనవరి 7 (డిడి 9 వార్త);**

తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో ముత్తారం మండలం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,ముత్తారం మండల మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం అన్నారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య లు మాట్లాడుతూ నిన్నటి రోజున బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కమాన్పూర్ మాజీ జడ్పిటిసి పుట్ట మధు ముత్తారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాట్లాడడం సరికాదని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు మండలంలోని రోడ్లన్నీ ఎంతటి అధ్వాన్న పరిస్థితికి వచ్చాయో ప్రజలందరికీ తెలుసునని,ఆ రోడ్ల దుస్థితికి గల కారణం ఇంకా ప్రజలెవరూ మరువలేదని అన్నారు.అప్పుడు రోడ్లన్నీ విధ్వంసం చేసి కనీస అభివృద్ధిని విస్మరించి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేకపోతున్న మీకు అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామం నుండి మీ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్న సొంత గ్రామం ఓడేడు వరకు 30 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మించాము ఇంకా అభివృద్ధి పనులు నడుస్తున్నాయి.

గత మీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో

గంగాపురి నుండి ఓడేడు వరకు ఉన్న రహదారి ఇసుక లారీలతో గుంతలమయం చేసి నాశనం చేసిన రహదారిని మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నేడు 60 కోట్ల రూపాయలతో నిధులు వెచ్చించి రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నవి మీకు కనబడడం లేదా?

మచ్చుపేట గ్రామం నుండి బగుళ్ల దేవస్థానం వరకు రెండు కోట్ల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మించాము అది మీ కళ్ళకు కనబడడం లేదా?

దర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయలకు పైగా వెచ్చించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేస్తున్నాం. కనబడడం లేదా?

మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో 60 లక్షలకు పైగా డబ్బులు వెచ్చించి అభివృద్ధి పనులను చేస్తున్నాం. అవి మీ కళ్ళకు కనబడడం లేదా?

పోతారం,దర్యాపూర్,శాత్రాజ్ పల్లి గ్రామాలలో నూతనంగా సాంక్షన్ అయిన సబ్ స్టేషన్లు మీకు కనబడడం లేదా?

12 కోట్లకు పైగా మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సిసి రోడ్లు మరియు పాఠశాలల ఆధునీకరణకు వెచ్చించిన డబ్బులు కనబడడం లేదా?

పోతారం నుండి హరిపురం వరకు రెండు కోట్లతో చెరువు కట్టమీద మినీ ట్యాంక్ బండ్ కొరకు మంజూరు అయిన నిధులు కనబడడం లేదా?

మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మీకు కనబడడం లేదా? అని అన్నారు. ఇప్పటికైనా సరే గత పదేళ్లలో మీ ప్రభుత్వ హయాంలో ముత్తారం మండలానికి అభివృద్ధి కొరకు మీరెన్ని కోట్లు వెచ్చించారో ?ఈ రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో ముత్తారం మండలానికి మా మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో అభివృద్ధి కొరకు మేమెన్ని కోట్లు వెచ్చించామో బహిరంగ చర్చ కైనా సరే సిద్ధమని సవాల్ విసిరారు.ఈరోజు మంథని మండలంలోని సూరయ్యపల్లి నుండి ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ శుక్రవారంపల్లి వరకు 29 కోట్ల 15 లక్షలతో డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసిన శ్రీధర్ బాబు గారికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి ముత్తారం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కళ్ళు తెరిచి చూడాలని పుట్టమదుకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్నేని బుచ్చంరావు, ముత్తారం మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాష,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాధం శ్రీనివాస్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవేన సంపత్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్,ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ&మండలంలోని పలు గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వృత్తి నైపుణ్యాలతోనే ఉజ్వల భవిష్యత్తు

## - ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్

- **నిరుద్యోగ యువత శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**
- **వైటీసీలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**



**భద్రాచలం, జనవరి 7 డిడి9 వార్త**

నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో గిరిజన యువతి యువకులకు గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ అందిస్తున్న కేంద్రాన్ని ఆయన సందర్శించారు. శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన యువకులకు పలు సూచనలు ఇస్తూ పై చదువులు చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఐటీడీఏ ద్వారా వివిధ కోర్సులలో వృత్తి నైపుణ్యాలకు సంబంధించిన శిక్షణలు యువతి, యువకులు శ్రద్ధగా నేర్చుకొని వివిధ ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొంది కుటుంబాలను పోషించుకోవాలని అన్నారు. 60 రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో యువతీ యువకులు శిక్షణ ఏజెన్సీల కోఆర్డినేటర్లు ఇస్తున్న సూచనలను అవగాహన చేసుకొని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ చేసిన యువతి యువకులకు నూతనంగా వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు రావడంతో డ్రోన్ ద్వారానే వ్యవసాయానికి సంబంధించి అన్ని పనులు చేసుకోవచ్చని అన్నారు. గెస్ట్ సర్వీస్ అసోసియేట్ మరియు ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ యువకులకు హైదరాబాదులో వివిధ ప్రైవేటు రంగములలో పనిచేయడానికి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులకు శిక్షణ పూర్తయ్యే వరకు ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తున్నందున చాలా శ్రద్ధగా శిక్షణ తీసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని అన్నారు. అనంతరం శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులకు శిక్షణకు సంబంధించిన మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, వివిధ కోర్సుల శిక్షకులు శ్రీనివాస్, అరుణ, సులోచన, అబ్దుల్, భవాని, అనూహ్య, వినీత, సమ్మయ్య యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లల హాజరు శాతాన్ని వంద శాతం పెంచేలా కృషి చేయాలి

- **సర్వారం అంగన్‌వాడీ కేంద్రం సందర్శనలో సర్పంచ్ శివకుమార్**



**మంథని, జనవరి 07(డిడి 9 వార్త);**
అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లల హాజరు శాతాన్ని వంద శాతం పెంచేలా కృషి చేయాలని సర్వారం అంగన్‌వాడీ కేంద్రం సందర్శనలో సర్పంచ్ బియ్యని శివకుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని మైదాంబండ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం పనితీరును మెరుగుపరచడం, చిన్నారుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడం కోసం సర్పంచ్ అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని వసతులను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార నాణ్యతను స్వయంగా రుచి చూసి పరిశీలించారు.

ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ గుడ్లు, పాలు అందుతున్నాయా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలకు పంపిణీ చేసే 'బాలామృతం' మరియు ఇతర రేషన్ సక్రమంగా అందుతోందని నిర్ధారించుకున్నారు. కేంద్రంలోని అటెండెన్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కేంద్రం ఆవరణను మరియు వంట గదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. చిన్నారులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సిబ్బందికి చెప్పారు. కేంద్రంలో ఉన్న ఆట వస్తువులను పరిశీలించి, అవి పిల్లలకు సురక్షితంగా ఉన్నాయో లేదో చూశారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని, ప్రాథమిక క్రమశిక్షణ నేర్పించాలని కోరారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న సరుకుల గడువు తేదీలను స్వయంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు విధిగా సమయపాలన పాటించాలని. కేంద్ర నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి లేదా పంచాయతీ దృష్టికి తీసుకురావాలన్నారుపిల్లల ఎదుగుదలను గమనిస్తూ ప్రతి నెల వారి బరువు, ఎత్తు వివరాలను నమోదు చేయాలని, చిన్నారులకు వేయాల్సిన టీకాలపై తల్లులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం, పప్పు దినుసుల నాణ్యత సంతృప్తికరంగా ఉందని ఆయన తెలిపారు. కేంద్రానికి అవసరమైన చిన్న చిన్న మరమ్మతులు మరియు పెయింటింగ్ పనులను త్వరలోనే చేయిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది. సర్పంచ్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు జంగా మోహన్ రెడ్డి. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి పార్టీ కై అధ్యాయన కమిటీ ఏర్పాటు

- **-ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సమస్యల పైన అధ్యయన కమిటీ సభ్యుడిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఎంపిక**

**హైదరాబాద్,జనవరి 7,(డిడి9 వార్త):**
తెలంగాణ జాగృతి పార్టీ కై బుధవారం తెలంగాణ జాగృతి కార్యకాలయంలో అధ్యక్షురాలు కవిత అధ్యాయన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సమస్యల పైన అధ్యయన కమిటీ సభ్యుడిగా తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ను ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు

తెలంగాణ జాగృతి రాష్ట్రంలో నూతన ప్రాంతీయ పార్టీగా ఏర్పాటు చేయబోతుండటం ఖాయం గా కనిపిస్తున్న నేపథ్యంలో పార్టీ ఏర్పాటుకోసం జాగృతి వ్యవస్థపాక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ప్రజలనుండే పార్టీకి కావాల్సిన అన్ని విషయాలను గ్రహించడం కోసం సుమారు ముప్పై అంశాలతో కూడిన కమిటీలను వేశారు

అందులో ప్రధానంగా జాగృతికి కవితకి ఆది నుండి బలంగా ఉన్న బహుజన నాయకుడు విద్యావంతుడు కవితకి అత్యంత అనునీతుడిగా ఉన్న నలమాస శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ రాష్ట్రము లో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వెతలు ,వారి బాధలు జీత బత్యాలు, ఉద్యగా భద్రత, ఆరోగ్యం, ఇన్సూరెన్స్ ఇలా అనేక అంశాల తో అధ్యయనం చేయనున్న దానికి సారధిగా శ్రీకాంత్ గౌడ్ ని కల్వకుంట్ల కవిత ఎంపిక చేశారు అనుబంధంగా పనిచేయటానికి ఈ కమిటీలో ఐదా ప్రశాంత్, వీరన్న కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఐలి కవిత వీరిని కూడ ప్రకటించారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల సాధనే ధ్యేయంగా తెలంగాణ జాగృతి భవిష్యత్ కార్యాచరణ మ్యానిఫెస్టో ఉండే విధంగా వీరు పని చేయనున్నట్లు తెలిపారు



# ఖమ్మం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**భద్రాచలం, జనవరి — (డిడి9 వార్త)**
ఖమ్మం పట్టణంలో ఈ నెల జనవరి 23, 24, 25 తేదీల్లో జరగనున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్ యూ నాయకులు పిలుపునిచ్చారు.

భద్రాచలం పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం ఎదుట పిడిఎస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా కమిటీ సభ్యులు దండుగుల రామ్ చరణ్, కనుకు జార్జి (పవన్ కళ్యాణ్) పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ కాస్మెటిక్ చార్జీలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, కేజీబీవీలలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పిడిఎస్ యూ అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులను విడుదల చేయాలని సంఘం పోరాడిందని గుర్తు చేశారు.

ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర మహాసభలలో గత ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు పట్ల హర్షం...



**మంథని, జనవరి 7(డిడి 9 వార్త)**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల. శ్రీధర్ బాబు మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామం నుండి ముత్తారం మండలం శుక్రవారం పల్లె వరకు డబుల్ రోడ్డుకు రూ.29కోట్ల15 లక్షల నిధులు మంజూరు చేసిన శ్రీధర్ బాబుకు సూరయ్య పల్లి మాజీ వార్డు సభ్యులు ఎరుకల సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తోనే రాబోయే రోజుల్లో గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడుస్తాయని సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# పన్నూర్ గ్రామపంచాయతీని సందర్శించిన డీపీఓ వీరబుచ్చయ్య

**మంథని, జనవరి 7(డిడి 9 వార్త);**
రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డీపీఓ వీరబుచ్చయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని డీపీఓ వీరబుచ్చయ్య సూచించారు. గ్రామపంచాయతీ స్థాయిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో పారదర్శకతతో ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం డీపీఓ వీరబుచ్చయ్యను సర్పంచ్ చిందం మహేష్ కృతజ్ఞతలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పన్నూర్ గ్రామ కార్యదర్శి బుక్యే ప్రేమలత పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారికి 'సమాచారం' గ్రూపు బాసట

- **రూ. 6 వేల ఆర్థిక సహాయం అందజేత..**
- **మానవత్వాన్ని చాటుకున్న సభ్యులు**
- **క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం**

**భద్రాచలం, జనవరి 7 డిడి9 వార్త**
దుమ్ముగూడెం మండలం, బురవేముల గ్రామం కు చెందిన క్యాన్సర్‌తో బాధపడుతున్న ముళ్ళపూడి సేయన్స్ వీర అనే ఐదు సంవత్సరాల బాబుకి మన సమాచారం గ్రూపు తరఫున 6000/ వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ గారు, గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్ గారు, శాంతరావు గారు, రవి గారు, గోపి గారు తదితరులు పాల్గొన్నారు. బాబు తండ్రి

ముల్లపూడి సత్య భాస్కర్, ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంటాడు. తండ్రి భాస్కర్ ప్రైవేట్ జాబ్ చేస్తున్నప్పటికీ, కొడుకు మీద ప్రేమతో ఇప్పటివరకు కొన్ని లక్షలు అప్పుచేసి వైద్యం చేయించారు. ప్రస్తుతం వారి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని తెలుసుకొని ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు.





# జజ్జనకర జనారే... జాతరకు చలోరే...



మేడారం వైపు ఎడ్లబండ్ల పయనం
చెట్ల కిందనే బండ్లు...
అక్కడే వంటావార్పులు,
మొదలైన జాతర సందడి
కరీంనగర్ నుంచీ అడవిబాటలో
పిల్లాపాపలతో, మూటముల్లతో
జాతరకు తరలిన కుటుంబాలు
“బండెనక బండి కట్టి”జానపద
గీతాలతో భక్తుల ఉత్సాహం
నిండుపున్నమి వెన్నెలలో మెరిసిన
మేడారం అడవి ప్రాంతం
సంప్రదాయానికి గౌరవంగా ఎడ్లబం
డ్లకు దారి ఇచ్చిన పోలీసులు
నలభై ఏండ్ల నాటి జాతర రోజుల్ని
గుర్తు చేసిన దృశ్యాలు
కోళ్లు–యాటలతో మొక్కులు...
పసుపు, కుంకుమ, బెల్లం
పంచుతూ ఆశీర్వాదాలు
కాలం మారినా చెరగని మేడారం
భక్తి సంప్రదాయం

**బండెనుక బండి కట్టి**
**మేడారం బాట పట్టి**
**“ఏ బండ్లె పోతావు కొడుకో...**
**సమ్మక్కకు మొక్కులియ్యా...”**
**అనే జానపద గీతాల మధ్య**
**ఎడ్లబండ్లతో భక్తులు మేడారం జాతరకు కదిలివస్తున్నారు.**

**ఏటూరునాగారం క్రైం,జనవరి 7 (డీడీ9 వార్త ):**

కరీంనగర్ జిల్లా నుంచి ప్రారంభమైన ఈ భక్తుల పయనం, భూపాలపల్లి, బెల్లంపల్లి, మహదేవ్‌పురం, మంచిర్యాల ఏరియాల చుట్టుపక్కల పల్లెలను దాటుకుంటూ అడవి మార్గాల గుండా మేడారం వైపు సాగుతోంది. ఈ బుధ, గురు, శుక్ర, ఆదివారం రోజుల మధ్యాహ్నానికైనా, రాత్రికైనా మేడారం చేరుకోవాలన్నదే వారి సంకల్పం.

ఎడ్లబండ్లలో పిల్లాపాపలతో, మూటముల్లతో బయలుదేరిన భక్తజనం... చెట్ల కిందనే బండ్లను నిలిపి, అక్కడే వంటావార్పులు చేసుకుంటూ జాతర పండుగను జరుపుకుంటున్నారు. పున్నమి వెన్నెలలో మేడారం అడవి పులకరించి పోతుండగా, భక్తుల హృదయాలు భక్తి పారవశ్యంతో నిండి పోతున్నాయి. నిండుపున్నమి కాంతుల్లో మేడారం అంతా మెరుపులు మెరుస్తూ, పండుగ వైభవం మరింత అందంగా కనిపిస్తోంది.

ప్రతీ జాతరకి కరీంనగర్ ఏరియా భక్తులు ఇదే విధంగా ఎడ్లబండ్లలో రావడం చూడముచ్చటగా మారింది. పోలీసు అధికారులు సైతం ఈ సంప్రదాయానికి గౌరవంగా ఎడ్లబండ్లకు దారి ఇచ్చి స్వాగతం పలుకుతున్నారు. ఇతర గ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి వచ్చిన ప్రముఖులు, ఉద్యోగులు కూడా ఈ దృశ్యాన్ని చూసి మురిసిపోతున్నారు.

సుమారు నలభై ఏండ్ల క్రితం రోడ్డు మార్గాలు మెరుగుపడని రోజుల్లో, మేడారం జాతరకు అంతా ఎడ్లబండ్లలోనే వచ్చేవారని పెద్దలు గుర్తు చేస్తున్నారు. మేడారం గ్రామ సమీపంలోని అడవుల్లో చెట్ల కింద బండ్లను నిలుపుకుని, దేవతలకు మొక్కులు చెల్లించి, కోళ్లను, యాటలను కోసి వంటావార్పులు చేసుకుని, తెల్లవారు జామున “మమ్మల్ని సల్లంగ సూడూ తల్లీ... వెళ్ళొస్తవమ్మా” అంటూ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళేవారు. గద్దెలపై ఉన్న దేవతల పసుపు, కుంకుమ, బెల్లాన్ని ఇంటి చుట్టుపక్కల వారందరికీ పంచి, జాతర ఆశీర్వాదాన్ని అందరికీ చేర్చేవారు. అదే సంప్రదాయం, అదే భక్తి భావం... కాలం మారినా, తరాలు మారినా, మేడారం జాతరలో ఇంకా జీవంతో నిలిచేలా కనిపిస్తోంది.